

బతుకమ్మ అంటే ఇష్టం



సాధారణంగా ఎలాంటి పండుగలు అయినా ఎవరి ఇళ్లలో వారే జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ మాత్రమే మహిళలు అంతా కలిసి గ్రామ చావడిలో జరుపుకుంటారు. అందుకే బతుకమ్మ పండుగ అంటే చాలా ఇష్టం. ఎక్కడెక్కడో ఉన్న బంధువులు, స్నేహితులు ఈ పండుగకు మాత్రం తప్పకుండా గ్రామాలకు చేరుకుని తొమ్మిది రోజుల పాటు ఉత్సవాల్లో పాల్గొంటారు. – కేతిరెడ్డి అరుణ, నిజామాబాద్, కోనరావుపేట

మహిళలకు ఇష్టమైన పండుగ



అన్ని పండుగలకంటే బతుకమ్మ పండుగ అంటేనే మహిళలకు చాలా ఇష్టం. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ కోసం రంగు, రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, కొత్త చీరలు ధరించి గ్రామ కూడళ్లలో పెట్టి ఆడుకుంటాం. ఏడాదికోసారి వచ్చే ఈ పండుగలో మహిళలు ఉత్సాహంగా పాల్గొంటారు. 15 రోజుల ముందునుంచే సందడి మొదలవుతుంది. –కాకరకాయల మంజుల, సుద్దాల, కోనరావుపేట

పూలను ఆరాధించే పండుగ



వినాయక చవితి, దుర్గామాత తదితర ఉత్సవాల్లో పూలతో దేవున్ని కొలుస్తారు. పూలనే కొలవడం ఈ పండుగ ప్రత్యేకత. గ్రామాల్లో దొరికే తంగేడు, గునుగు తదితర పలు రకాల పూలను సేకరించి బతుకమ్మను పేరుస్తాం. బతుకమ్మలను అన్నింటిని ఒక్కచోట పెట్టి ఆడే పండుగ. ఇంటిల్లిపాది ఒకే చోట చేరి వేడుకలను నిర్వహించుకోవడం ప్రతీ సంవత్సరం కొత్త ఆనందాలను నింపుతోంది. – తీగల జయశ్రీ, నాగారం, కోనరావుపేట

క్లుప్తంగా

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక


వైష్ణవి


నిత్య


శ్రీనిజ

ఇల్లంతకుంట: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట మోడల్‌స్కూల్ విద్యార్థులు పి.వైష్ణవి, ఎం.నిత్య, కె.శ్రీనిజ, గాలిపల్లి హైస్కూల్ విద్యార్థులు బుర్ర హర్షవర్ధన్, సుధగోని అఖిల్, చక్రాల వినయ్, కేశవేణి అన్విత, ఎంద్ర సంజన ఎంపికయ్యారు. నిజామాబాద్ జిల్లా ముప్కాల్‌లో ఈనెల 25 నుంచి 28 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ గంగాధర్, గాలిపల్లి హెచ్‌ఎం పావని తెలిపారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



బోయినపల్లి: మండలంలోని విలాసాగర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ల చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ కల్లేపల్లి సతీశ్, గ్రామ అధ్యక్షుడు సాగరం కనకయ్య, జూలపల్లి సంపత్ రావు, దయ్యాల కొమురయ్య, జోగు శంకర్, సాగరం రవి, దమ్మ మల్లిఖార్జున్, లబ్ధిదారులు గజ్జెల రాజు, రాజు, పొన్నం శ్రీనివాస్, ముందుగంటి మధుసూదన్, తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన


ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి, వట్టిమల్ల గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను హౌజింగ్ డీఈ ముజాఫర్ గురువారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్లవద్దకు వెళ్లి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణ సమయంలో నాలుగుసార్లు బిల్లులు మంజూరవుతాయన్నారు. ఆయన వెంట కార్యదర్శులు అనిల్, జ్యోతి తదితరులు ఉన్నారు.

నియామకం



ఇల్లంతకుంట: జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా మండలంలోని దాచారంకు చెందిన మారవేని రాజుయాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మండల యాదవ సంఘం సభ్యుల హక్కుల కోసం పోరాడుతానని తెలిపారు. కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారబోయిన చంద్రశేఖర్ యాదవ్, ఎల్లయ్య, దయాకర్, రాజు ,మల్లేశం ,అజయ్, శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తాగునీరు అందించాలి

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని కిషన్‌దాస్‌పేట మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు రోజు తాగునీరందించాలని ఎంఈవో కృష్ణహరి అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు తాగునీరు రావడం లేదని ఫిర్యాదు రావడంతో గురువారం ఎంఈవో విచారణ చేపట్టారు. ఆయన వెంట ఉపాధ్యాయుడు ప్రశాంత్ ఉన్నారు.

శిక్షణ తరగతులకు హాజరుకావాలి

తంగళ్లపల్లి: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కోసం మండల కేంద్రంలోని రాజా ప్రఫుల్లా రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న శిక్షణా తరగతులకు పట్టణ, మండలం పీఓ, ఏపీవోలుగా నియామకమైనవారు హాజరుకావాలని ఎంపీడీవో లక్ష్మీ నారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని రైతువేదికలో పీవో (పోలింగ్ ఆఫీసర్), ఏపీవో (అదర్ పోలింగ్ ఆఫీసర్)లకు శిక్షణ నిర్వహించనున్నారు.మండలంలోని 199 మంది పీ వోలు, 77మంది ఓపీవోలకు శిక్షణ ఇవ్వనున్నారు.

స్తంభాన్ని ఢీకొన్న ఆటో

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని సాయిబాబా కమాన్ వద్ద గల విద్యుత్ స్తంభాన్ని గురువారం రాత్రి ఆటో ఢీకొట్టింది. ఈ ఘటనలో స్తంభం విరిగింది. దీంతో కొంత సమయం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.


కోనరావుపేట: కొలనూర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


ఇల్లంతకుంట: పొత్తూరులో కుంకుమపూజల్లో పాల్గొన్న మహిళలు

దుర్గామాతకు ఘనంగా పూజలు


ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో కాత్యాయినీ రూపంలో అమ్మవారు

కోనరావుపేట/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట: దేవీ శరన్నవారాత్రోత్సవాల్లో భాగంగా దుర్గామాతకు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామా త అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరులో దుర్గాదేవి మండపంవద్ద మహిళలు కుంకుమ పూజలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితుడు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లోని మండపాల్లో అమ్మవారు కాత్యాయినీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాచర్ల గొల్లపల్లిలో నాలుగో రోజు అమ్మవారి వద్ద మహిళలు కుంకుమపూజలు నిర్వహించారు. మండపాల వద్ద అన్నదానాలు చేశారు. వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


ముస్తాబాద్ : వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఎల్లారెడ్డిపేట: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి సారాయా అంజుమ్ కోరారు. మండలంలోని నారాయణపూర్, కిషన్‌దాస్‌పేట ఆరోగ్య ఉప కేంద్రాల ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించారు. కిషన్‌దాస్‌పేటలో కంటి వైద్య నిపుణులు శృతి 104 మందికి, నారాయణపూర్‌లో దంత వైద్యులు సారా 72 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: గ్రామాల్లో ఆరోగ్య మహిళా శిబిరాలను చేసుకోవాలని స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ దొండపాటి సోని అన్నారు. మండలంలోని రహీంఖాన్‌పేట సబ్ సెంటర్‌లో వైద్యశిబిరం నిర్వహించారు. వివిధ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు నవనీత, సంధ్య, ఏఎన్‌ఎం స్వరూప, హెచ్ఈవో వెంకటరమణ ప్రసాద్, ఫార్మాసిస్ట్ అనిల్ కుమార్, ఆశాలు ఎల్లవ్వ, తార, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో మహిళలకు వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి లహరి మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. పోతుగల్ వైద్యాధికారి గీతాంజలి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి


మాట్లాడుతున్న వెంకట్

సిరిసిల్ల అర్బన్ : సిద్దిపేట బార్ అసోసియేషన్‌లోని న్యాయవాదులు శ్రీకాంత్, మురళిమోహన్‌రావు ప్రధాన న్యాయమూర్తిపై చేసిన వ్యాఖ్యలను పట్టణ ఎస్సీ న్యాయవాదులు ఖండించారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి వెంకట్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రధాన న్యాయమూర్తి ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి కావడంతోనే ఆయనపై వాట్సాప్‌లో అనుచిత వ్యాఖ్యలతో పోస్టులు పెట్టడం న్యాయ వ్యవస్థను అగౌరవ పరచడమేనన్నారు. సమావేశంలో న్యాయవాదులు కొల్లూరి ధర్మేందర్, కుంట శ్రీనివాస్, చంటి సుజీవన్, మౌళి, రమేశ్, చంద్రశేఖర్, రాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

‘డబుల్’ ఇళ్లు ఇవ్వకుంటే ఆందోళన చేపడుతాం

ఇల్లంతకుంట: దసరా పండుగ సందర్భంగా మండలకేంద్రంలోని లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు పంపిణీ చేయకుంటే ఆందోళన చేపడుతామని సామాజిక ఉద్యమకారుడు, ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ సావనపల్లి రాకేశ్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఆయన మాట్లాడారు.

కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట: నాగారంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాదిగ మహారాజుల యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొమ్ము వంశీ ఎన్నికయ్యారు. గురువారం సమావేశమైన సభ్యులు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కొమ్ము మధు, కార్యదర్శిగా బొడ్డు శంకరయ్య, కులసంఘం గౌరవాధ్యక్షులుగా దేవరాజు, కొమ్ము మల్లయ్యను ఎన్నుకున్నారు.

కొండచిలువ హతం



వేములవాడ: పట్టణంలోని గాంధీనగర్‌లోని అంజయ్య ఇంట్లో గురువారం భారీ కొండచిలువ కనిపించింది. దీంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కాలనీవాసులు కొండచిలువ చంపివేశారు. మూలవాగుకు వరద కొనసాగుతుండటంతోపాటు శివారు ప్రాంతాలు ముళ్లపొదలతో నిండి ఉండటంతో తరచూ పాములు వస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సన్మానం

రుద్రంగి: మండలంలోని సర్పంచ్ తండా గ్రామానికి చెందిన మాలోత్ సంతోష్ – శారద చిన్న కుమారుడు మాలోత్ ఠాకూర్ సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా మానాల గ్రామస్తులు ఠాకూర్‌ను సన్మానించారు. మాజీ సర్పంచ్, రిటైర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మాలోత్ నరహరి నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, ప్యాక్స్ వైస్ చైర్మన్ భూక్యా అంబర్సింగ్, నాయకులు ఉన్నారు.

బతుకమ్మ పాట రిలీజ్


సాంగ్ రిలీజ్ చేస్తున్న వైద్యుడు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పెద్దబడిలో భువన్ ఆర్ట్స్ యూట్యూబ్ చానెల్ ఆధ్వర్యంలో నిర్మించిన ‘అందాలపూల బతుకమ్మ’ వీడియో సాంగ్‌ను స్థానిక వైద్యులు సత్యనారాయణస్వామి, అభినయ్ గురువారం రిలీజ్ చేశారు. ఈ పాటను స్థానిక పెద్దబడి, గిద్దెచెరువు, రాజన్నపేట శివాలయం పరిసరాల్లో చిత్రీకరించారు.

వర్షానికి కూలిన ఇల్లు



గంభీరావుపేట: మండలంలోని ముస్తఫానగర్ గ్రామానికి చెదిన బండ నర్సయ్య ఇల్లు వర్షానికి కూలిపోయింది. నర్సయ్య హుటాహుటిన ఇంట్లోంచి బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పింది. నిరుపేద కుటుంబాన్ని అధికారులు ఆదుకోవాలని మాజీ వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడు బండ రమేశ్ కోరారు.

గుంతలు పూడ్చివేత

కోనరావుపేట: మండలంలోని సుద్దాల- మారుపాక గ్రామాల మధ్య రహదారిపై ఉన్న గుంతలను కాంగ్రెస్ నాయకులు పూడ్చారు. మండలంలోని సుద్దాల-మారుపాక ప్రధాన దారిలోని కల్వర్టు దెబ్బతిని గుంతలుపడడంతో ప్రయాణికులు, వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. మంగళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నాయకుడు బాధవేణి బాలరాజు ఆధ్వర్యంలో మట్టి, మొరంతో గుంతలను పూడ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేశ్, శేఖర్, పరశురాములు, మల్లేశం, మహేశ్, హరీశ్, నాగరాజు, దాసు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన గౌడ సంఘం నాయకులు



ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మండలానికి చెందిన జై గౌడ సంఘం నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జై గౌడ ఉద్యమం, రాష్ట్ర కమిటీ వివరాలు, కాళ్ల రాంపూర్ సంఘటన గురించి వివరించారు. ఉద్యమానికి సహకరించాలని కోరారు. జై గౌడ రాష్ట్ర అధికార ప్రతినిధి ముష్కం దత్తాద్రిగౌడ్, జిల్లా అధ్యక్షుడు పందిర్ల లింగంగౌడ్, అధికార ప్రతినిధి గంట వెంకటేశ్ గౌడ్, ఉపాధ్యక్షుడు గుర్రం సత్యనారాయణగౌడ్, మండల అధ్యక్షుడు ఆరెల్లి రమేశ్ గౌడ్ తదితరులున్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి


సిరిసిల్ల టౌన్ : అవగాహన కల్పిస్తున్న డీడబ్ల్యూవో లక్ష్మీరాజం

సిరిసిల్లటౌన్: మహిళలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని డీడబ్ల్యూవో లక్ష్మీరాజం అన్నారు. గురువారం పట్టణంలో పోషణమాసం సందర్భంగా గర్భిణులకు సీమంతం, అన్నప్రాసన, పిల్లలకు అక్షరాభ్యాసం, ప్రీ స్కూల్ బుక్స్, పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉమారాణి, సూపర్‌వైజర్ సుష్మిత, అంగన్‌వాడీ కార్యకర్తలు జి.వింధ్యారాణి, ఏ.అరుణ, పద్మలత, సునీత, జ్యోతి, ఆయాలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు కోరారు. ముస్తాబాద్, పోతుగల్ అంగన్‌వాడీల్లో పోషన్ అభియాన్ మాసోత్సవాలను గురువారం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఓటుహక్కు విలువైనది



కోనరావుపేట: మండలకేంద్రంలోని బూత్ 237, 239లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఓటు చోరీ నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడంలో ఓటుహక్కు విలువైనదన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలపర్చడంలో యువత ముందుండాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నిత్యానందం, సందీప్, సృజన్, జలేందర్ శ్రీనివాస్, జనార్ధన్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు అందజేత



సిరిసిల్ల అర్బన్ : పట్టణ పరిధిలోని తొమ్మిదో వార్డు సర్దాపూర్‌లో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్ బతుకమ్మ, దసరా పండగ సందర్భంగా వారికి దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో జతనం యాదయ్య, మట్టి రాములు, మేకల కనకయ్య, రాజనర్సు, పవన్, పర్శయయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో చందుర్తి మాజీ ఉపసర్పంచ్ ?

చందుర్తి: మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ చిర్రం తిరుపతిని గురువారం వేములవాడ పోలీసులు అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. జిల్లా కేంద్రానికి చెందిన రియల్టర్ సిరిగిరి రమేశ్ హత్య కేసులో ప్రధాన నిందితునిగా భావిస్తున్న చిర్రం రవి మండలకేంద్రవాసి. నిందితుడిగా భావిస్తున్న రవికి మాజీ ఉపసర్పంచ్ తిరుపతి చిన్నాన్న కుమారుడు. రవి కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడలోనే నివాసం ఉంటున్నారు. కాగా రవి ఆచూకీ కోసం ఆయన భార్యను పోలీసులు బుధవారం ఠాణాకు పిలిపించారన్న విషయం తెలుసుకుని పిల్లలు ఒంటరిగా ఉంటారని, ఆ ఇంటికి వెళ్లానని అంతకన్న తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసుల విచారణలో మాజీ ఉపసర్పంచ్ వెల్లడించినట్లు సమాచారం. రాత్రి వరకు తిరుపతిని వదిలిపెట్టకపోవడంతో ఏం జరుగుతుందోనని చర్చ సాగింది.



ముస్తాబాద్: మండలంలోని నామాపూర్‌లో స్వశక్తి మహిళా సంఘం భవనం శిథిలావస్థకు చేరింది. ఇరవై ఐదేళ్ల క్రితం నిర్మించడంతో శిథిలమవుతోంది. మరమ్మతు పనులు చేపడితే భవనం వినియోగంలోకి వస్తుందని మహిళలు కోరుతున్నారు. స్వశక్తి మహిళల సమావేశాలకు ఉపయోగపడేలా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : కల్యాణి ఏపీఎం, సెల్ : 9177501048

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ఒక్కేసి పువ్వేసి చందమామ..


వేములవాడ రాజన్న ఆలయ ఆవరణలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


ధర్మగుండంలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు


గంభీరావుపేట: కొత్తపల్లిలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు

వేములవాడ: వేములవాడ పట్టణంలో బతుకమ్మ వేడుకలు గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. రామ రామ రామ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమామ అని బతుకమ్మ పాటలు పాడుతూ ఆడిపాడారు. ఎడతెరిపి లేని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పట్టణ మహిళలు రాజన్న ఆలయ ఆవరణలో బతుకమ్మల ఆడారు. అనంతరం ధర్మగుండంలో నిమజ్జనం చేశారు.

గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రగతి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి గ్రామైక్య సంఘం ఆవరణలో ఆడిపాడారు.

డే కేర్ కేంద్రానికి తరలింపు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని కిష్టంపల్లి సర్కార్ పాఠశాలలో ఉంటున్న ఓ వృద్ధురాలిని అధికారులు తంగళపల్లి మండలం మండేపల్లి డే కేర్ కేంద్రానికి తరలించారు. సిద్దిపేట జిల్లా రాంపూర్ నుంచి వచ్చి ఇక్కడి పాఠశాలలో ముచ్చాల లచ్చవ్వ (80) తలదాచుకుంటోంది. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా వృద్ధురాలిని డే కేర్ కేంద్రానికి తరలించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. స్పందించిన అధికారులు లచ్చవ్వను డే కేర్ కేంద్రానికి తరలించారు. లచ్చవ్వ పూర్తి వివరాలను అధికారులు సేకరించారు.

దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు


వేములవాడ అర్బన్ : నివాళి అర్పిస్తున్న నాయకులు


ఎల్లారెడ్డిపేటలో ..

గంభీరావుపేట: మండలకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేశ్, ప్రధాన కార్యదర్శి మల్లేశ్ యాదవ్, నాగరాజు గౌడ్, సర్వోత్తం, సత్యనారాయణ, శ్రీనివాసచారి, దేవేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండల బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో చింతపల్లి వెంకటేశ్వరరావు, మహేశ్, పవన్, సంజీవరెడ్డి, తిరుపతి తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలో బీజేపీ అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. జిల్లా నాయకులు గొట్టే రామచంద్రం, జింక వెంకటి, ముష్టం శ్రీనివాస్ గౌడ్, చింతల పర్శరములు, దుర్గం తిరుపతి, కదార్ల వికాస్, కాసర్ల మల్లేశం, బెండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నాయకులు భారతీయ జన సంఘ్ నాయకులు శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్, దేశెట్టి శ్రీనివాస్, మేకల మల్లేశం, బత్తిని సాయ గౌడ్, స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గంట బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, నాయకులు బందారపు లక్ష్మారెడ్డి, లక్ష్మణ్, బాలాగౌడ్, మహేశ్ గౌడ్, బాలయ్య, మారవేణి రంజిత్‌కుమార్ తదితరులున్నారు.

బోయినపల్లి: మండలకేంద్రంలో బీజేపీ మండల నాయకులు జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు ఎడపెల్లి పరశురామ్, గుడి రవీందర్‌రెడ్డి, ఉదారి నర్సింహాచారి, రాజూరి కిరణ్, బొంగాని అశోక్, గంగాధర్, జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, రాజేశం, నవీన్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ముస్తాబాద్: ఆవునూర్‌లో స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. ఆవునూర్‌కు చెందిన భాస్కర్ తల్లి ఇటీవల మృతిచెందగా, భాస్కర్ మిత్రులు రూ.12వేల నగదు, బియ్యం గురువారం అందజేశారు. ఇక్కడ జవ్వాజి బాలకృష్ణ,వెంకటేశ్, నర్సయ్య, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులున్నారు.